

కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి

తెలంగాణ ఏర్పడ్డాక మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. 8లో



సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి పాలన సాగిస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. 8లో

గరిష్టం / కనిష్టం
34° / 24°

వాతావరణం

జిల్లాలో గురువారం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. మధ్యాహ్నం తర్వాత పలు ప్రాంతాల్లో ఎండ ప్రభావం పెరుగుతుంది.

ఘననాథుడికి వీడ్కోలు



జిల్లా కేంద్రంలో కనుల పండువగా శోభాయాత్ర

- మున్నేరులో గణపతి ప్రతిమల నిమజ్జనం
- హాజరైన మంత్రి పువ్వాడ, ఎంపీ నామా
- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ గౌతమ్, సీపీ వారియర్



శోభాయాత్రలో దప్పు వాయిస్తున్న యువతి

మున్నేరు వద్ద నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న వినాయకుడి ప్రతిమలు

ఖమ్మంగాంధీచౌక్: తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథునికి భక్తులు బుధవారం అంగ రంగ వైభవంగా వీడ్కోలు పలికారు. కులమతాలకు అతీతంగా గణపతిని ఊరే గింపుగా తీసుకెళ్లారు. జిల్లా వ్యాప్తంగా 3,500 మం డపాలను ఏర్పాటుచేయగా, చివరి రోజు ప్రత్యేక పూజల అనంతరం వాహనాల్లో భక్తులు నిమజ్జనా నికి బయలుదేరారు. ఈసందర్భంగా బ్యాండ్ మేళాలు, కోలాటాలు, డీజే శబ్దాల నడుమ గణనాథుడిని వాహనాలపై ఉంచి ఊరేగింపు నిర్వ హించారు. ఇక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తీసుకొస్తున్న వినాయక ప్రతిమలకు గాంధీచౌక్‌లో స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యాన స్వాగతం పలికి నిమజ్జనానికి పంపించారు. ఈసందర్భంగా పలుచోట్ల భక్తులు, ఉత్సవ కమిటీల బాధ్యులు అన్నదానం, తాగునీరు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ముస్లింల నేతృత్వాన కూడా తాగునీరు సరఫరా చేశారు. ఇక ఖమ్మంలోని కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్‌ల వద్ద మున్నేరులో విగ్రహాలను క్రెయిన్ల సాయంతో నిమజ్జనం చేయగా బుధవారం అర్ధరాత్రి వరకు కూడా కార్యక్రమం కొనసాగింది.

ఇకపై మట్టి విగ్రహాలతోనే ఉత్సవాలు

జలాశయాల్లో నీరు కలుషితం కాకుండా వచ్చే ఏడాది నుంచి వంద శాతం మట్టి విగ్రహాలతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. ఖమ్మం గాంధీచౌక్‌లో స్తంభాద్రి ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నేరు వెంట రూ.690 కోట్లతో రక్షణ గోడలు, రూ.180 కోట్లతో కాల్వొడ్డు వద్ద తీగల వంతెన, మరో మూడు చెక్ డ్యామ్‌లు నిర్మిస్తున్న నేపథ్యాన నీరు కలుషితం కాకుండా భక్తులందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు. జిల్లా యంత్రాంగం, స్తంభాద్రి ఉత్సవ సమితి ఉత్సవాలు విజయవంతంగా ముగిసేలా కృషి చేశారని అభినందించారు. ఎంపీ నామా నాగే శ్వరరావు మాట్లాడగా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్ ఉరభి, సుడా, మార్కెట్ చైర్మన్లు విజయ్‌కుమార్, దోరేపల్లి శ్వేత, స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షుడు వినోద్ లాహో టితో పాటు కీసర జయపాల్‌రెడ్డి, గెంట్యాల విద్యా సాగర్, వెంపటి లక్ష్మీనారాయణ, కన్నం ప్రసన్న కృ ష్ణ, అల్లిక అంజయ్య, మూలగుండ్ల శ్రీహరి తదిత రులు పాల్గొన్నారు. ఆతర్వాత మంత్రి పువ్వాడ మున్నేరు వద్దకు వెళ్లి వినాయక నిమజ్జనాన్ని ప్రారంభించారు.



మున్నేరులో గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న మంత్రి అజయ్‌కుమార్



నిమజ్జనానికి వెళ్తున్న ప్రతిమలపై పూలు చల్లుతున్న మంత్రి పువ్వాడ, ఎంపీ నామ, కలెక్టర్ గౌతమ్, సీపీ వారియర్ తదితరులు



గంగమ్మ ఒడిలోకి చేరుతున్న గణనాథుడు

జీవితాంతం పోరాడిన బాపూజీ

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా ఎంపీలతో కలిసి నివాళి



బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి పువ్వాడ, ఎంపీ రవిచంద్ర

ఖమ్మంమయూరిసెంటర్: స్వాతంత్ర్య సమ రయోధుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాంతం తెలంగాణ ఏర్పాటు కోసం పోరాడారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహానికి ఎంపీ లు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచం ద్రతో కలిసి బుధవారం మంత్రి నివాళుల ర్పించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమం లో పోరాడిన బాపూజీ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్రాన్ని సాధిం చారని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో నేతన్నల సంక్షేమానికి రూ.500 కోట్లు కేటాయించడం తో పాటు బీమా పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియనాయక్, రాము లునాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, సుడా, మార్కెట్ చైర్మన్లు విజయ్‌కుమార్, దోరేపల్లి శ్వేత, అదనపు కలెక్టర్ డి.మధుసూ దన్‌నాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.జ్యోతి, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళితో పాటు బొమ్మ రాజేశ్వరరావు, పగడాల నాగరాజు, చిలక మర్రి శ్రీనివాస్‌బాబు, బెండెం జనార్దన్, బండారు శ్రీనివాస్, సత్యనారాయణ, పిల్లల మర్రి కొండలరావు, సంపత్, శివరామకృష్ణ, సుగుణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

ఆర్టీసీని లాభాల బాట పట్టిద్దాం..

కరీంనగర్ జోన్ ఈడీ వినోద్‌కుమార్



ఖమ్మం డిపోలో పరిశీలిస్తున్న ఈడీ వినోద్‌కుమార్

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం డిపో సహా రీజియన్‌లోని అన్ని డిపోలు లాభాల బాట పట్టేలా ఉద్యోగులు కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ వినోద్‌కుమార్ సూచిం చారు. ఖమ్మం డిపోలోని వివిధ విభాగాల్లో బుధవారం తనిఖీ చేసిన ఆయన ఉద్యోగులతో సమావేశమయ్యారు. ప్రయాణికులతో మర్యా దగా వ్యవహరించడం ద్వారా ఓఆర్ పెంచా లని తెలిపారు. ఏయే రూట్లలో నష్టాలు వస్తు న్నాయో గుర్తించడమే కాక అందుకు కార ణాలను అన్వేషించి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఈడీ డిపోలో మొక్క నాటారు. ఈకార్యక్రమంలో ఆర్ఎం సీహెచ్.వెంకన్న, డిప్యూటీ ఆర్ఎంలు పవిత్ర, బి.ప్రసాద్, ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు రామయ్య, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైరాలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్



గోదాంలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

వైరా: రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వైరాలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటుచేయ నున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలె క్టర్ సత్యప్రసాద్ బుధవారం గోదాంలో పరిశీలించారు. నియోజకవర్గంలో పోలింగ్‌స్టే షన్లు, అవసరమయ్యే ఈవీఎంలపై ఆరా తీసిన ఆయన భద్రతపై అధికారులకు సూచనలు చేశారు. ఆతర్వాత తహసీల్దార్ కార్యాలయం లో వివిధ పార్టీల నాయకులతో సమావేశమై ఓటరు జాబితా తయారీ, మార్పులు, చేర్పు లకు వచ్చిన దరఖాస్తుల పరిశీలనపై చర్చిం చారు. వైరా ఏసీపీ రెహమాన్, తహసీల్దార్ కే.వీ.శ్రీనివాస్, డీటీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సమృద్ధిగా ఎరువుల నిల్వలు



ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఏఓ సరిత

ఖమ్మంవ్యవసాయం: జిల్లాలో సమృద్ధిగా ఎరు వుల నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.సరిత వెల్లడించా రు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్, కాల్వొడ్డు, పొట్టి శ్రీరాములు రోడ్లలో ఎరువుల దుకాణాల్లో అధికారులతో కలిసి బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల ని ల్వలు, ఈ-పాస్ అమలు, రికార్డులను పరిశీలించి కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడి వివ రాలు ఆరా తీశారు. అనంతరం డీఏఓ సరిత మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎక్కడా ఎరు వుల కొరత లేదని, ఈ విషయంలో జరుగు తున్న ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని సూచిం చారు. వ్యాపారులు ఎవరైనా యూరియా కృ త్రిమ కొరత సృష్టించి ధరలు పెంచితే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఖమ్మం అర్బన్ ఏఓ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టీకాలతోనే చిన్నారులకు ఆరోగ్యరక్ష

కొణిజర్ల: చిన్నారులకు నిర్ణీత వ్యవధిలో టీకాలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని జిల్లా వ్యాక్సినేషన్ మేనే జర్ సీ.హెచ్.రమణ తెలిపారు. కొణిజర్ల, తీగ లబంజర, గుబ్బగుర్తి గ్రామాల్లో కొణిజర్ల వైద్యాధికారి సురేష్ ఆధ్వర్యాన బుధవారం చేపట్టిన వ్యాక్సినేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో పాటు గర్భిణు లకు వ్యాక్సిన్ల ఆవశ్యకతపై అవగాహన కల్పిం చారు. పల్లె దవాఖానా వైద్యులు శ్రీలేఖ, తులసి, ఉద్యోగులు రమణ, వరమ్మ, ముం తాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో ప్రశాంతంగా నిమజ్జనం

ఖమ్మంక్రైం: జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచే శారు. భారీ క్రేన్లు, స్పీడ్ బోట్లను ఏర్పాటుచేయ డమే కాక గజ ఈతగాళ్లను నియమించారు. ఇంకా కేఎంసీ, వైద్య, ఆరోగ్యశాఖ, ఆర్అండ్‌బీ, పోలీసు ఉద్యోగులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా షీ టీమ్స్ బృందాలను నియమించడమే కాక డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిమజ్జనాన్ని సీపీ విష్ణు ఎస్. వారియర్ పర్యవేక్షించారు. అలాగే, కలెక్టర్ వీ.పీ.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్‌తో కలిసి సీపీ మున్నేరు వద్ద పరిశీలించారు. శోభా యాత్ర మార్గం లోని సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి పరిశీలించారు.



సీసీ టీవీల పుటేజీని పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

పులిగుండాలలో 'పర్యాటక' యాత్ర

ఖమ్మం స్పోర్ట్స్: ప్రపంచ పర్యాటక దినోత్సవం సం దర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యాన పెనుబల్లి మం డలం పులిగుండాల అటవీ ప్రాంతంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం ట్రెక్కింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆతర్వాత అటవీ శాఖ అధికారులు పులిగుండాల ప్రాము ఖ్యతను వివరించగా.. అక్కడి వ్యర్థాలను విద్యార్థు లు తొలగించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, తల్లాడ రేంజ్ ఆఫీసర్ అరవింద్, డీఆర్ఓ రామారావు, అధ్యాపకులు కృష్ణవేణి, ఎఫ్ఎస్ఓ కాలు, బీట్ ఆఫీసర్లు లావణ్య, సరిత పాల్గొన్నారు.



పులిగుండాల వద్ద ఉద్యోగులతో విద్యార్థులు

ఉత్సాహంగా పర్యాటక దినోత్సవం

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధ వారం ఖమ్మంలోని లకారం ట్యాంక్‌బండ్‌పై వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యా టక శాఖ అధికారి బి.సుమన్‌చక్రవర్తి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఇచ్చిన సాంస్కృ తిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



లకారం ట్యాంక్ బండ్‌పై వేడుకల్లో నృత్యం చేస్తున్న దృశ్యం

ఖాళీ స్థలాల్లో చెత్త ఉండొద్దు..



సాక్షి ఫోన్ ఇన్

- తీయించకపోతే యజమానికి జరిమానా
- మురుగునీరు నిలిచినా, చెత్త తీసుకెళ్లక పోయినా ఫిర్యాదు చేయండి
- డ్రెయిన్లు లేని ప్రాంతాల్లో కచ్చా కాల్వలు తవ్విస్తాం
- 'సాక్షి' ఫోన్ ఇన్‌లో కేఎంసీ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి

ఖమ్మంమయూరిసెంటర్: 'ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖాళీ స్థలాలతో సమస్య తలె త్తుతోందని గుర్తించి రెండేళ్లుగా ప్రత్యేక దృష్టి సారిం చాం. నగరంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగినా, నీరు నిలిచినా యజమానికి జరిమానా విధించి శుభ్రం చేయిస్తున్నాం. అయినా పలు చోట్ల స్థలాల యజమానులు అలసత్వం వహిస్తున్నారు. మురుగు నిలిచి, పిచ్చిమొక్కలు పెరిగిన ఖాళీ స్థలాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడమే కాక ప్రజలకు తలెత్తే సమస్యలకు పరిష్కారం చూపి స్తాం' అని కేఎంసీ డిప్యూటీ కమిషనర్ బి.మల్లీశ్వరి వెల్లడించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా సాగుతోందని, రోజు విడిచి రోజు ఇళ్ల నుం డి వ్యర్థాల సేకరణ జరుగుతోందని తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ఫిర్యాదుచేస్తే వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై 'సాక్షి' ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన 'ఫోన్ ఇన్'లో మల్లీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర వాసుల ప్రశ్నలకు సమాధా నాలు చెప్పిన ఆమె... కొన్ని సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందిని పంపించారు. ఈ సందర్భంగా ఫోన్ ఇన్‌లో ప్రజలు అడిగిన ప్రశ్నలు, డీసీ ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి.

- **57వ డివిజన్ జగ్జీవన్‌రామ్ కాలనీకి వారాని కోసారి కూడా చెత్త బండి రావడం లేదు. దీంతో చెత్త పేరుకుపోతోంది. బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు.**

– రాంబాబు, 57వ డివిజన్, ఖాజా, శుక్రవారిపేట

జవాబు : రోజు విడిచి రోజు ప్రతీ డివిజన్‌లో చెత్త సేకరణ జరుగుతోంది. అలా రాకపోతే ఫిర్యాదు చేయొచ్చు. ప్రజలు కూడా వాహనాల సిబ్బందికే చెత్త ఇవ్వాలి తప్ప రోడ్ల వెంట వేయొద్దు.

- **డ్రెయినేజీల నిర్మాణం కోసం తవ్విన గుంతల్లో నీరు చేరి దోమలు పెరుగుతున్నాయి.**

– శివసుబ్రమణ్యం, 54వ డివిజన్

జ : డ్రెయినేజీ నిర్మాణం కోసం తీసిన గుంతల్లో నీటిని తొలగిస్తాం. పైపులైన్ల మరమ్మతు త్వరగా పూర్తిచేయిస్తాం. ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బం దిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం.

- **ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. దీంతో మురుగు నీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి.**

– లక్ష్మీనారాయణ, పుష్ప, జయనగర్ కాలనీ / కిషన్, 20వ డివిజన్

జ : ఖాళీ స్థలాలతో ఎదురయ్యే సమస్యలు చాలావ రకు పరిష్కరించగలిగాం. ఇంకా కొన్ని చోట్ల యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎక్కడైనా ఖాళీ స్థలం ఉండి చెత్త పేరుకుపోతే యజమాని ఫోన్ నెంబర్ మా సిబ్బందికి ఇవ్వండి. వారికి జరిమానా విధించి చర్యలు తీసుకుంటాం.

- **ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో గేదెలు కట్టేస్తుండడంతో దోమలు, దుర్వాసనతో ఇబ్బంది ఎదురవుతోంది.**

– లింగానాయక్, మాణిక్యనగర్, చెరువుబజార్

జ : శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను పంపించి సమస్య పరిశీలిస్తాం. మా సిబ్బంది వచ్చినప్పుడు సమస్య ఉన్న ప్రాంతాలను చూపించండి.

- **విద్యాసంస్థల వ్యర్థాలు బయట వేస్తున్నారు. దీంతో దోమలు పెరగడమే కాక కుక్కల బెడద ఎక్కువైంది.**

– కిషన్, కవిరాజ్‌నగర్, రోడ్డు నంబర్–6

జ : వ్యర్థాలను బయటకు వేసే వారికి జరిమానా విధిస్తాం. తొలుత నిర్వాహకులకు చెత్త బయట వేయొద్దని సూచిస్తాం. అయినా మారకపోతే మా దృష్టికి తీసుకరండి.

- **డ్రెయినేజీలు లేక వర్షపునీరు, మురుగు నీరు ఖాళీ స్థలాల్లోకి చేరుతుంది.**

– పి.ఏసు, శ్రీనివాసనగర్ / వాహబ్, 21వ డివిజన్ / లింగానయాక్, బల్లేపల్లి

జ : డ్రెయినేజీలు లేని ప్రాంతాల్లో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. ఇప్పటివ రకైతే నిలిచిన నీటిని తీయిస్తాం.

- **పన్నులు చెల్లిస్తున్నా రోడ్లు, డ్రెయిన్లు లేవు. మమ్మల్ని ఎవరూ పట్టించుకోక ఖమ్మంలోనే ఉన్నామా అని అనిపిస్తోంది.**

– భరత్, 1వ డివిజన్ / మంగీలాల్, 1వ డివిజన్, విద్యానగర్

జ : సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్క రిస్తాం. డ్రెయిన్లు లేని చోట కచ్చా కాల్వల ద్వారా మురుగు బయటకు వెళ్లేందుకు చర్యలు తీసుకుం టాం.

- **వీధి లైట్లు లేక ఇబ్బంది పడుతున్నాం.**

– జీ.ఎస్, మంచికంటి నగర్

జ : విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో లైట్లు ఏర్పాటు చేయలేకపోయారు. ప్రత్యామ్నాయంగా లైట్ల ఏర్పాటుపై దృష్టి సారిస్తాం.

- **వీధి కుక్కల బెడద కారణంగా రాత్రి పూట నిద్ర ఉండడం లేదు.**

– అశోక్, ఇందిరానగర్

జ : కుక్కలను ఒక ప్రాంతం నుండి మరో ప్రాం తానికి తరలించే హక్కు కేఎంసీకి లేదు. కుక్కల సం తతి పెరగకుండా ఆపరేషన్లు చేయిస్తున్నాం. అలాగే, ప్రతీ కుక్కకు వ్యాక్సిన్ వేయిస్తున్నాం. మీ ప్రాంతంలో కుక్కల సమస్య పరిష్కారానికి వీలైన చర్యలు తీసుకుంటాం.

క్లుప్తంగా

వైఫల్యాలే విజయానికి సోపానాలు

- సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి
- మైనార్టీ గురుకులంలో ముగిసిన క్రీడాపోటీలు



మాట్లాడుతున్న సీఐ తిరుపతిరెడ్డి

కారేపల్లి: జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలను భవిష్యత్ విజయాలకు సోపానాలుగా మలుచుకోవాలే తప్ప కుంగిపోవద్దని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి సూచించారు. కారేపల్లిలోని మైనార్టీ బాలికల గురుకుల విద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి బాలికల అండర్–14, అండర్–17 క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి. ఈపోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా ఖమ్మం గర్ల్స్–1 పాఠశాల జట్టు నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు బహుమతులు అందజేసి మాట్లాడారు. తొలుత అతిథులకు విద్యార్థినులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు అరుణకుమారి, ఎం.శైలజ, సీతామహాలక్ష్మి, గీతాజ్యోతి, హిమబిందు, నమిబి, అబీదాసల్మా, రమేష్, వైస్ ప్రిన్సిపాల్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు

ఖమ్మంసహకారనగర్: స్కూల్ అసిస్టెంట్ల బదిలీల సందర్భంగా రూపొందించిన సీనియారిటీ జాబితాల్లో తప్పులు దొర్లినందున.. అన్నింటినీ సరిచేసి అప్పీళ్లను పరిష్కరించాక పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేయాలని టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు కోరారు. ఈసందర్భంగా బుధవారం డీఈఓ సోమశేఖరశర్మకు వినతిపత్రం అందజేశాక యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడారు. ర్యాంకు నమోదులో జరిగిన పొరపాట్లు సరిచేయడంతో పాటు నేరుగా నియమితులైన వారికి ఇచ్చిన ఫీడర్ కేటగిరీ పాయింట్లుతొలగించాలన్నారు. ఈమేరకు ఉపాధ్యాయులు చేసుకున్న అప్పీళ్లను పరిష్కరించాక తుది జాబితా విడుదల చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి.సురేష్‌తో పాటు వి.శ్రీనివాసరావు, గోవిందరావు, రవికిరణ్, రాజు, లక్ష్మణ్, రవి తదితరులు ఉన్నారు.

కొత్త బోర్డు ఏర్పడ్డాకే పరీక్షలు నిర్వహించాలి

ఖమ్మంమయూరిసెంటర్: గ్రూప్–1 పరీక్షను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యాన రాష్ట్రప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ బోర్డు నైతిక బాధ్యత వహించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం బోర్డులోని వారిని తొలగించి కొత్త వారిని నియమించాకే పరీక్షలు నిర్వహించాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు సార్లు పరీక్ష రద్దు కావడమంటే లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలో ఆడుకోవడమేనని తెలిపారు. అభ్యర్థుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుని, బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని రంగారావు డిమాండ్ చేశారు.

కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అజయ్, పక్కన ఎంపీ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధు, ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి తదితరులు

- పదికి పది సీట్లు గెలిపించి కేసీఆర్ రుణం తీర్చుకోవాలి
- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- పిండిప్రోలులో ఎంపీలతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

తిరుమలాయపాలెం: తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యాన కనీవినీ రీతిలో అభివృద్ధి జరుగుతోందని... ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. మండలంలోని పిండిప్రోలులో నిర్మాణం పూర్తయిన గ్రామ పంచాయతీ భవనం, విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించగా, రూ.2 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందాళ, పక్కన మంత్రి అజయ్, ఎంపీలు నామా, రవిచంద్ర, ఎమ్మెల్సీ మధు

ఉపేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి.. ఆతర్వాత ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. గతంలో గ్రామపంచాయతీలకు రూ.లక్ష, రూ.2లక్షలు వస్తేనే గొప్పగా భావించే వారని.. కానీ ఇప్పుడు రూ.కోట్ల నిధులు కేటాయిస్తున్న సీఎం కేసీఆర్ గ్రామాలను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాలను చూసిన వారు ఇప్పుడు పరిశీలిస్తే ఎంత మార్పు వచ్చిందో తెలుసుకోవచ్చన్నారు.

రైతాంగానికి 24 గంటల విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా, మూడుగంటల విద్యుత్ చాలని చెప్పిన రేవంత్‌రెడ్డి కావాలో తేల్చుకోవాలని సూచించారు. 2014కు పూర్వం పాలేరు నియోజకవర్గంలో తాగు, సాగునీటికి ఇక్కట్లు ఉండేవని... కేసీఆర్ ప్రత్యేక దృష్టితో రూ.వేల కోట్లు నిధులు వెచ్చించి భక్తరామదాసు ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా నీరు ఇస్తున్నారని తెలిపారు. త్వరలోనే సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తవుతుందని చెప్పారు. అయితే, ఎవరో ఒకరు కడుపునొప్పితో బాధపడుతూ అందరికీ రుద్దాలని చూస్తున్నారని .. అలాంటి వారి నమ్మి మోసపోవద్దని మంత్రి సూచించారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్ నేతలకు తగిన గుణపాఠం చెప్పేలా వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలిపించాలని పిలుపునిచ్చారు.

మనమే అగ్రస్థానంలో ఉన్నాం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వాన చేస్తున్న అభివృద్ధితో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. నాడు కరువుతో అల్లాడిన ప్రాంతాన్ని నేడు సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. కాగా, మోసపూరిత మాటలతో వచ్చే వారిని నమ్మకుండా కేసీఆర్‌ను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ మనస్సు మనిషి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో కేసీఆర్‌ను చూస్తే తెలుస్తుందని చెప్పారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కరువు పీడిత ప్రాంతమైన తిరుమలాయపాలెంకు భక్తరామదాసు ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వార సాగు, తాగునీరు ఇచ్చిన కేసీఆర్‌ని మరోసారి ఆశీర్వదించాలని కకోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వద్దిరాజు రవిచంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, ఎంపీపీ మంగీలాల్, సర్పంచ్ నామా ప్రసాద్‌తో పాటు చావా వేణు, రాజు, పులుగుజ్జు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



నీలాద్రిలో ఉత్తర ప్రాకార మండపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెంకటవీరయ్య, పక్కన ప్రజాప్రతినిధులు

- కేసీఆర్ నేతృత్వాన అన్నివర్గాలకు లబ్ధి
- సత్తుపల్లి ఎమ్మెల్యే వెంకటవీరయ్య

పెనుబల్లి: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం కేసీఆర్ పాలన సాగుతోందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. పెనుబల్లి మండలం లంకపల్లి, కొత్తలంకపల్లి, శ్రీనివాసపురం, ఏరుగట్ల, నీలాద్రి, గౌరారం, భవన్నపాలెం, లింగగూడెం, పెనుబల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేయగా, పూర్తయిన పనులను ప్రారంభించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాగా, నీలాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రూ.50 లక్షలతో నిర్మించే ఉత్తరద్వార ప్రాకార మండపానికి శంకుస్థాపన చేశారు. పలు గ్రామాల్లో ఇంటి స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి ద్వారా మంజూరు పత్రాలు అందజేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే, పెనుబల్లి షాదీఖానా మరమ్మతు పనులు, పెనుబల్లి –గంగదేవిపాడు మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించి మేళతాళాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలకగా కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కల్లూరు మార్కెట్ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావుతోపాటు మందడపు అశోక్‌కుమార్, కాకా రుద్రజారాణి, సోడే రాంబాబు, మువ్వా సరోజిని, చెలికాని నీలాద్రిబాబు, పాకాల వెంకటరమణ, భూక్యా ప్రసాద్, వంగా నిరంజన్, కర్నాటి వీరభద్రారెడ్డి, కోమటి ప్రసాద్, తేజావత్ తావునాయక్, లక్ష్మీకాంత, తిరుమలశెట్టి నాగదాసు, తాళ్లూరి శేఖర్‌రావు, వంగా గిరిజాపతిరావు, చీకటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

30న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

వైరా: కొణిజర్ల మండలం అంజనాపురంలో రూ.250 కోట్లతో నిర్మించే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తెలిపారు. ఈమేరకు మంత్రి పర్యటనలో బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వైరాలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రూ.250 కోట్ల విలువైన ఫ్యాక్టరీ వైరా నియోజకవర్గంలో ఏర్పాటు కానుండడం అదృష్టమని తెలిపారు. సుమారు 3వేల మందికి ఫ్యాక్టరీ ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. తొలుత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలన

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో పరిధిలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 30వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ తదితరులు పాల్గొననుండగా, కాకర్లపల్లి రోడ్డులోని చంద్రా గార్డెన్స్‌లో సభ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఏసీపీ రామానుజం, సీఐ మోహన్‌బాబు, కమిషనర్ కె.సుజాత పరిశీలించారు. నాయకులు వీరపనేని బాబీ, నరుకుళ్ల శ్రీను, పర్వతనేని వేణు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైరా ఎమ్మెల్యే రాములునాయక్, తదితరులు



సత్తుపల్లిలోని సభాప్రాంగణంలో పరిశీలిస్తున్న ఏసీపీ, చైర్మన్ తదితరులు

పోటాపోటీగా లడ్డూ వేలం పాటలు

- బాసిత్‌నగర్‌లో రూ.1.20లక్షలు..
- బూడిదంపాడులో దక్కించుకున్న ముస్లిం

కామేపల్లి/ఖమ్మం అర్బన్: వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా స్వామి చేతిలో ఉన్న లడ్డూను నిర్వాహకులు వేలం వేశారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలం బాసిత్‌నగర్‌లోని శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ఆవరణలోని విగ్రహం వద్ద లడ్డూను సర్పంచ్ ధరావత్ బాలు రూ.1.20 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే, ఖమ్మం ఇందిరానగర్‌లోని బాలగణపతి ఆలయం వద్ద లడ్డూను రూ.19,116కు నాగ్ల మల్లికార్జున్‌రావు దక్కించుకున్నారు. ఇక రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గాంధీసెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం లడ్డూకు పోటీ నెలకొంది. ఈసందర్భంగా వేలం నిర్వహించగా మహమ్మద్ మోహినుద్దీన్ రూ.26 వేలకు పాడి లడ్డూ దక్కించుకోగా మత సామరస్యం వెల్లివిరిసినట్లయింది. ఈ సందర్భంగా లడ్డూతో ఊరేగింపు నిర్వహించిన మోహినుద్దీన్ కుటుంబానికి అందజేశారు.



కామేపల్లి : సర్పంచ్ బాలుకు లడ్డూ అందజేస్తున్న నిర్వాహకులు



ఖమ్మం అర్బన్ : ఇందిరానగర్‌లో లడ్డూ దక్కించుకున్న మల్లికార్జున్‌రావు



రఘునాథపాలెం : బూడిదంపాడులో మొహినుద్దీన్‌కు లడ్డూ అందజేస్తున్న నిర్వాహకులు

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ముదిగొండ: పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత, తదితర సమస్యలు రాకపోగా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా సంక్షేమ అధికారి సుమ తెలిపారు. ముదిగొండ రైతు వేదికలో బుధవారం సీడీపీఓ కమలప్రియ ఆధ్వర్యాన నిర్వహించిన పోషకాహార మాసోత్సవాల్లో ఆమె మాట్లాడారు. గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు వ్యక్తిగత ఆరోగ్యంతపై శ్రద్ధ వహిస్తూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలటీచర్లు ఇచ్చే సలహాలు పాటిస్తూ క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని తెలిపారు. అనంతరం ఇంటి వద్దే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారుచేసే విధానాన్ని వివరించిన అంగన్‌వాడీ టీచర్లు, పలు ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు పసుపులేటి దుర్గ, సర్పంచ్‌లు లక్ష్మీ, కోటి అనంతరాములుతో పాటు సంధ్యారాణి, దామోదర్‌తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గంజాయి మత్తులో ఘర్షణ



ఘర్షణకు పాల్పడుతున్న వ్యక్తులు

మధిర: గంజాయి మత్తులో ముగ్గురు వ్యక్తులు ఘర్షణకు పాల్పడిన ఘటన బుధవారం మధిర లోని ఆర్వీ కాంప్లెక్స్ సమీపాన చోటుచేసుకుంది. ఘర్షణకు పాల్పడిన వారు మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పరస్పరం దాడులకు పాల్పడగా ముగ్గురికి గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న మధిర టౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నేలకొండపల్లి: కూలీ పని కోసం వచ్చిన మహిళ రోడ్డు ప్రమాదంలో మతి చెందింది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం లక్కవరానికి చెందిన దగ్గుపాటి వెంకటనర్సమ్మ(50) మరికొందరితో కలిసి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని అప్పలనరసింహాపురంలో వ్యవసాయ పనులకు వస్తోంది. రోజు మాదిరిగానే మంగళవారం కూడా ఆటోలో వచ్చిన ఆమె సాయంత్రం వెళ్తుండగా కొంగర శివార్లలో ఇంకో ఆటో వీరి ఆటోను ఢీకొట్టింది. దీంతో వెంకటనర్సమ్మకు తీవ్రగాయాలు కాగా, ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె రాత్రి మృతి చెందగా బుధవారం ఉదయం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

మూత్ర విసర్జన కోసం మరో ప్లాట్‌ఫాంకు..

- రూ.10 మినహాయించుకున్న హైదరాబాద్ మెట్రో
- ఆ రూ.10తో పాటు అదనంగా రూ.10వేలు చెల్లించాలని ఫోరం తీర్పు

ఖమ్మంలీగల్: హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ మెట్రో స్టేషన్‌లో మూత్రవిసర్జన కోసం ప్లాట్‌ఫాం మారినందుకు గాను రూ.10 మినహాయించుకోవడంతో ఓ న్యాయవాది ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో మినహాయించుకున్న రూ.10కి తోడు అదనంగా రూ.10వేలు చెల్లించాలని వినియోగదారుల కమిషన్ చైర్మన్ వి.లలిత, సభ్యురాలు ఎ.మాధవీలత బుధవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలిలా ఉన్నాయి. ఖమ్మంకు చెందిన న్యాయవాది వెల్లంపల్లి నరేంద్రస్వరూప్ 2019 జనవరి 10న హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ ఎల్‌బీ.నగర్ మెట్రో రైల్వేస్టేషన్‌లోకి ప్రవేశించాక తూర్పు వైపు దారిలో టాయిలెట్లు లేక పడమర వైపు వెళ్లాడు. ఈక్రమంలో మెట్రో అధికారులు జారీ చేసిన కార్డు స్వైప్ చేసి మళ్లీ పాత మార్గానికి వచ్చేందుకు ఇంకో సారి స్వైప్ చేశాడు. ఈమేరకు కార్డు నుంచి రూ.10 మినహాయించుకున్నారు. అయితే, తాను రైలు ఎక్కాల్సిన మార్గంలో టాయిలెట్లు లేక వెళ్లినందున అదనంగా డబ్బులు తీసుకున్నారని, రోజు వేలాది మందికి ఇలాగే జరుగుతోందని నరేంద్ర ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కమిషన్ చైర్మన్, సభ్యులు కేసును పరిశీలించి అదనంగా వసూలు చేసిన రూ.10 తిరిగి ఇచ్చేయడమే కాక కాక డిస్‌ప్లే బోర్డులు పెట్టాలని ఆదేశించింది. అంతేకాక ఆయన అసౌకర్యానికి రూ.5వేలు, కోర్టు ఖర్చుల నిమిత్తం మరో రూ.5వేలు 45 రోజుల్లోగా చెల్లించాలని తీర్పునిచ్చారు.

42కేజీల గంజాయి స్వాధీనం

ముదిగొండ: మండలంలోని వల్లభి చెక్‌పోస్టు మీదుగా కారులో తరలిస్తున్న 42కేజీల గంజాయిని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్‌ఐ గజ్జెల నరేష్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రా ప్రాంతానికి చెందిన కిషోర్, బలరామ్ ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని వరంగల్‌లో విక్రయించేందుకు కారులో వెళుతనఆనరు. ఈమేరకు వల్లభి చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఐ నరేష్, సిబ్బంది వెంకన్న, వీరారెడ్డి వాహనాలు తనిఖీ చేస్తుండగా కిషోర్, బలరామ్ పారిపోవడానికి యత్నించగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా కారుతో పాటు రూ.10లక్షల విలువైన 42కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

పెనుబల్లి: మండలంలోని పాత కారాయిగూడెం గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా అపశృతి చోటు చేసుకుంది. గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్లే క్రమంలో ఊరేగింపు నిర్వహించారు. డీజే శబ్దాలతో నృత్యం చేస్తుండగా ఊరేగింపులో పాల్గొన్న గ్రామానికి చెందిన దూదిపాళ్ల సత్యం(50) ఒక్కసారిగా కింద పడిపోయాడు. దీంతో పరిశీలించగా ఆయన మృతి చెందినట్లు గుర్తించారు. ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిసింది.

బైక్ ఢీకొని మహిళ...



జ్యోతి(ఫైల్)

ఇల్లెందు: పట్టణంలోని జగదాంబాసెంటర్‌లో బస్ కోసం వేచి ఉన్న ఓ మహిళ బైక్ ఢీకొని మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన భూక్యా జ్యోతి(51) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఖమ్మం ఆస్పత్రికి వెళ్లేందుకు గ్రామం నుంచి ఇల్లెందు జగదాంబా సెంటర్‌కు వచ్చి బస్సు కోసం ఎదురుచూస్తోంది. అదే సమయంలో లలితా కళామందిర్ ఏరియాకు చెందిన హోంగార్డు బాబు కుమారుడు ప్రవీణ్ బైక్‌పై వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలుకాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని తెలిపారు. మృతురాలి కుమారుడు సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి...

కామేపల్లి: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటనపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని జాస్తిపల్లికి చెందిన గద్దం రమేష్(56) కొద్ది నెలలుగా మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోగా, పత్తి, మిరప సాగుకు అప్పులు చేశాడు. ఆయన మంగళవారం మద్యం తాగి ఇంటికి రావడంతో కుటుంబీకులు మందలించారు. దీంతో అందరూ బయటకు వెళ్లాక ఆయన ఇంట్లోని కలుపు మందు తాగగా స్థానికులు గుర్తించి ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై రమేష్ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: ఓ వివాహిత పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మండలంలోని మోటాపురానికి చెందిన తులసి కుటుంబ కలహాల కారణంగా బుధవారం పురుగుల మందు తాగింది. ఈ విషయాన్ని గమనించి కుటుంబీకులు నేలకొండపల్లి ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు.

రూ.78లక్షలకు ఐపీ దాఖలు

ఖమ్మం లీగల్: ఖమ్మం రోటరీనగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గోరంట్ల విద్యాసాగర్ రూ.78.10 లక్షలకు గాను దివాలా పిటిషన్(ఐపీ) దాఖలు చేశాడు. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా బంధువులు, స్నేహితుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేశారు. అయితే, అప్పులు తీర్చే పరిస్థితి ఎదురైందని చెబుతూ 14 మందిని ప్రతివాదులుగా చేర్చి ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాది ద్వారా బుధవారం ఐపీ దాఖలు చేశాడు.